క్లుప్తంగా

దర్గాలో ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ ప్రార్థనలు



నెల్లూరు(వీఆర్సీసెంటర్): బారాషహీద్ దర్గాలో నిర్వహిస్తున్న రొట్టెల పండగకు ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (టెక్నికల్) గురవయ్య మంగళవారం విచ్చేశారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం స్వర్ణాల చెరువులో రొట్టెలు పట్టుకున్నారు. నెల్లూరు టౌన్ ఈఈ శ్రీధర్, డీఈఈలు మధుసూదన్‌రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పేరెంట్, టీచర్ మెగా మీటింగ్ రేపు

నెల్లూరు (టౌన్): జిల్లాలోని 3,422 పాఠశాలల్లో ఈ నెల 10న మెగా పేరెంట్, టీచర్ సమావేశం నిర్వహించనున్నట్లు డీఈఓ బాలాజీరావు తెలిపారు. డీఈఓ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. జిల్లాలోని వివిధ స్థాయిల ప్రజా ప్రతినిధులు ఈ సమావేశాల్లో పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశానికి సంబంధించి విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఇప్పటికే ఆహ్వాన పత్రికలను అందించామని వివరించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్స్, రంగోలి తదితర ఆటల పోటీలు నిర్వహిస్తామన్నారు. అదే రోజు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపడతామన్నారు. ప్రతి పాఠశాలలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో 2,30,330 మంది విద్యార్థులు మొక్కలు నాటే విధంగా స్థానిక నర్సరీల నుంచి మొక్కలు తెప్పిస్తామన్నారు. ఇందుకు సంబంధించి నిధులను ఎంఈఓలకు అందజేశామన్నారు.

రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు



విడవలూరులో..

కొడవలూరు: మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో పచ్చిరొట్ట విత్తనాలను రాయితీపై ఇస్తున్నామని, దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ విజయలక్ష్మి సూచించారు. మండలంలోని యల్లాయపాళెంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విత్తనాలు అవసరమైన రైతులు వీఏఏను సంప్రదించి 50 శాతం రాయితీపై పొందొచ్చని చెప్పారు. కౌలు రైతులు సంబంధిత వీఆర్వోను సంప్రదించి సీసీఆర్ కార్డులను చేయించుకోవాలని సూచించారు. ఏఈఓ వెంకట్రావు, వీఏఏ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

⇨ **విడవలూరు:** మండలంలోని దండిగుంట, రామచంద్రాపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి లక్ష్మి, వీఏఏలు వెన్నెల, ప్రవీణ్, తమీమ్ తదితరులు పాల్గొన్నారు.

బీమాను నమోదు చేసుకోండి

కోవూరు: పడుగుపాడు, కోవూరు – 3 గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి రజని మాట్లాడారు. వరి పంట వేసిన రైతులు బీమాను నమోదు చేసుకోవాలని సూచించారు. సహాయకులు మౌనిక, రాజశేఖర్, వీఏఏ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

⇨ **మనుబోలు:** రైతులు తమ పొలాల్లో జీలుగ, పిల్లిపెసర లాంటి పచ్చిరొట్ట పంటలు సాగు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చని మండల వ్యవసాయాధికారి వెంకటకృష్ణయ్య అన్నారు. గురివిందపూడి, చెరుకుమూడి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తే రైతులు అధిక లాభాలు గడించవచ్చని తెలిపారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

నెల్లూరు సిటీ: దివంగత సీఎం వైఎస్సార్ జయంతి వేడుకలను నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.

➡ నగరంలోని కరెంటాఫీస్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు.

➡ 24వ డివిజన్లోని కల్లూరుపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

➡ ములుమూడిలో నిర్వహించిన కార్యక్రమంలో దొడ్ల మస్తానయ్య, చెంచయ్య, శ్రీనివాసులు, పుల్లయ్య, మస్తాన్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

➡ పొట్టేపాళెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. నేతలు బండి శ్రీకాంత్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, కోటేశ్వరరావు, వెంకట్రావు, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

➡ ధనలక్ష్మీపురంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

➡ గొల్లకందుకూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. సుధాకర్‌రెడ్డి, గుంజి బాబూరావు, అవుల గోపాలయ్య, బోగోలు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కరెంటాఫీస్ సెంటర్‌లో..

➡ కొత్తవెల్లంటిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

➡ సౌత్‌మోపూరులో నిర్వహించిన కార్యక్రమంలో నేతలు బండ్ల రాజేంద్రప్రసాద్, కిరణ్‌రెడ్డి, మస్తానయ్య, వెంకటేష్, అంకయ్య, నానీ, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): గాంధీబొమ్మ సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సిటీ జనరల్ సెక్రటరీ, అడ్వొకేట్ సుధీర్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. మల్లికార్జునరావు, హనీఫ్, నెహెమ్యా తదితరులు పాల్గొన్నారు.



పొట్టేపాళెంలో..



గొల్లకందుకూరులో..



ములుమూడిలో..



సౌత్‌మోపూరులో..

ప్రసన్న ఇంటిపై దాడి హేయం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): రాష్ట్ర రాజకీయాల్లో నెల్లూరుకు ప్రత్యేకమైన స్థానం ఉందని, అలాంటి చోట మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నివాసంపై దాడులు చేయడంతో జిల్లా రాజకీయాలకు చెరగని మచ్చ పడిందని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రసన్నను నగరంలోని ఆయన నివాసంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, జిల్లా నేతలతో కలిసి మంగళవారం పరామర్శించిన అనంతరం విక్రమ్‌రెడ్డి మాట్లాడారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమని.. విమర్శ చేసినంత మాత్రన ఇలా దాడులు చేయించడం ఎంత వరకు సబబో ఆలోచించుకోవాలని హితవు పలికారు. ఇంట్లోని సామగ్రిని ధ్వంసం చేశారని, కారును బోల్తా కొట్టించారంటే ఎంత మంది దాడికి వచ్చి ఉంటారో అర్థమవుతోందని చెప్పారు.



మాట్లాడుతున్న విక్రమ్‌రెడ్డి

పరామర్శ

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. దాడి ఘటనను అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



సుబ్రహ్మణ్యస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

నెల్లూరు సిటీ: నగరంలోని 29వ డివిజన్లో గల వీఏమ్మార్‌నగర్‌లో సుబ్రహ్మణ్యస్వామి ఆలయ నిర్మాణానికి విరాళాన్ని మంగళవారం అందజేశారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని రూ.10116ను ఆలయ కమిటీకి స్థానిక మైనార్టీ నేత రఫీ ఆధ్వర్యంలో ఇచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మల్లి, బాబు, ఫజల్, పోలయ్య, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.



వేడుకగా పోలేరమ్మ జాతర

నెల్లూరు(బృందావనం): నగరంలోని 49వ డివిజన్లో గల జయలలితనగర్ అరవపాళెంలో పోలేరమ్మ జాతరను మంగళవారం నిర్వహించారు. అమ్మవారిని ఎమ్మెల్సీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జిగ జయకృష్ణారెడ్డి, నేతలు ఖాదర్, శింగంశెట్టి అశోక్, సుమధుర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



'మసకబారుతున్న నెల్లూరు ప్రతిష్ట'

నెల్లూరు రూరల్: వ్యక్తిగత విమర్శలు, ప్రతి దాడులతో నెల్లూరు ప్రతిష్ట మసకబారుతోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడారు. పార్టీ కోవూరు నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శులు దాసరి ప్రసాద్, కాసా శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహనాయుడు, మహిళా మోర్చా అధ్యక్షులు సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

ధర్మరాజస్వామి దేవస్థానంలో పూజలు

నెల్లూరు(బృందావనం): మూలాపేటలోని ద్రౌపదీదేవి సమేత కృష్ణ ధర్మరాజస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా చప్పరోత్సవం, కీచకవధ ఉత్సవాలను మంగళవారం జరిపారు. పూజా కార్యక్రమాలను దేవస్థాన ప్రధానార్చకుడు చక్రపాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉభయకర్తలుగా చెన్నూరు అనిల్‌కుమార్, పద్మజ, యశ్వంత్‌తేజ, కీర్తి ఆనంద్, ఉద్దండి అమరలింగం, అరుణ దంపతులు వ్యవహరించారు. ఈఓ జానకి తదితరులు పర్యవేక్షించారు.

నేత్రదానం



మంజునాథ్ (ఫైల్)

నెల్లూరు(అర్బన్): నగరంలోని డ్రైవర్స్ కాలనీకి చెందిన మంజునాథ్ సోమవారం మృతి చెందారు. ఈ క్రమంలో ఆయన నేత్రాలను కుటుంబసభ్యుడు శివకోటాచారి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు శివాజీ యూత్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్‌నాయుడు సహకారంతో దానం చేశారు. వీటిని ఎల్వీ ప్రసాద్ ఐ ఆస్పత్రి టెక్నీషియన్ సునీల్ సేకరించి.. కుటుంబసభ్యులకు సర్టిఫికెట్‌ను అందజేశారు. నేత్రదానం చేయాలనుకునే వారు 99595 89321 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రాజయ్య సేవలు మరువలేనివి

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: సీఐటీయూ మండల నేత పాశం రాజయ్య సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు. మండలంలోని పెనుబల్లికి చెందిన రాజయ్య సోమవారం మృతి చెందారు. ఈ క్రమంలో ఆయన భౌతికకాయంపై యూనియన్ జెండా కప్పి నివాళులర్పించారు.

తైక్వాండోలో కాంస్య పతకం

నెల్లూరు (టౌన్): నేపాల్‌లో నిర్వహించిన తైక్వాండో ఆసియా కప్ ఓపెన్ ఇంటర్నేషనల్ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాన్ని రత్నం స్కూల్ విద్యార్థి తనీష్ సాధించారని ప్రిన్సిపల్ మహబూబ్‌బాషా పేర్కొన్నారు. ఈ మేరకు ఏసీనగర్‌లోని స్కూల్లో విద్యార్థిని మంగళవారం అభినందించారు.



మెగా రక్తదాన శిబిరం

నెల్లూరు (టౌన్): ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని జయభారత్ ఆస్పత్రిలో మెగా రక్తదాన శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. అపోలో ఆస్పత్రి డాక్టర్ శ్రీరామ్ సతీష్, కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ రాణాప్రమోద్‌రెడ్డి, ఏబీవీపీ రాష్ట్ర సహ సంఘటన కార్యదర్శి సుబ్బరాజు, జిల్లా కన్వీనర్ హేమంత్‌రెడ్డి, నగర సహాయ కార్యదర్శి సుకుమార్, నేతలు మౌనీష్, మదన్, సుజిత్, వీరశంకర్ తదితరులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల నివారణకు కృషి

నెల్లూరు(అర్బన్): సీజనల్, కీటక జనిత వ్యాధుల నివారణకు ఆశ కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా మలేరియా విభాగ సహాయాధికారి నాగార్జునరావు సూచించారు. ఆశ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీని స్థానిక ఎన్పీటీ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలతో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దోమలు వృద్ధి చెందకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. మలేరియా, డెంగీ తదితర జ్వరాలు నమోదైన ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య చర్యలను చేపట్టడంతో పాటు ఫీవర్ క్లినిక్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టణ ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ రీనాభారతి, మలేరియా విభాగ ప్రతినిధులు శ్యామ్‌సన్‌బాబు, రామారావు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీలో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు

దెబ్బతిన్న రోడ్లను బాగు చేయాలి

నెల్లూరు(బారకాసు): ఆత్మకూరు బస్టాండ్, రామలింగాపురం అండర్ బ్రిడ్జిల వద్ద దెబ్బతిన్న రోడ్లను పూర్తి స్థాయిలో బాగు చేయాలని కమిషనర్ నందన్ ఆదేశించారు. అండర్ బ్రిడ్జిల వద్ద రోడ్లను ఆర్ అండ్ బీ, కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగాధికారులతో కలిసి మంగళవారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం బారాషహీద్ దర్గా వద్ద రొట్టెల పండగ సందర్భంగా చేపడుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఇంజినీరింగ్ విభాగ ఎస్ఈ రామ్మోహన్‌రావు, ఈఈ రహంతుజానీ, ఆర్ అండ్ బీ ఈఈ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సూచనలిస్తున్న నందన్

భక్తులకు మెరుగైన వైద్యాన్ని అందించాలి

నెల్లూరు(అర్బన్): వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ద్వారా భక్తులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఏడీఎంహెచ్ఓ ఖాదర్‌వలీ పేర్కొన్నారు. బారాషహీద్ దర్గా వద్ద రొట్టెల పండగకు వస్తున్న భక్తుల కోసం జిల్లా సర్వైలెన్స్ ఆఫీసర్ డాక్టర్ భాస్కర్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని మంగళవారం పరిశీలించిన అనంతరం ఖాదర్‌వలీ మాట్లాడారు. రెండు రోజుల్లో 2582 మందికి వైద్యం చేయడమే కాకుండా మరో ఎనిమిది మందిని ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో చేర్పించి చికిత్సను అందించడాన్ని అభినందించారు. స్పెషలిస్ట్ వైద్య నిపుణులు తులసీకుమారి, ఫాసిల్‌బాను, కిశోర్ శ్రీరామ్, శిరీషా, మెడికల్ ఆఫీసర్ కల్యాణ్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ చేజర్ల సుధాకర్‌రావు, మెడికల్ సిబ్బంది హరిప్రసాద్, రవికుమార్, బ్రహ్మారెడ్డి, శశి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఖాదర్‌వలీ

నేటి నుంచి గురుపూర్ణిమ మహోత్సవాలు

నెల్లూరు(బృందావనం): బాలాజీనగర్ సమీపంలోని సాయిదర్బార్ అద్దాల మందిరంలో గురుపూర్ణిమ మహోత్సవాలను బుధవారం నుంచి శుక్రవారం వరకు నిర్వహించనున్నామని మందిర మేనేజింగ్ ట్రస్టీ, చైర్మన్ మధుసాయి పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను సాయిమాత నిత్యాన్నప్రసాదాలయం ద్వారకామాయిలో మంగళవారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఉస్మాన్‌సాహెబ్‌పేటలోని కోదండరామస్వామి దేవస్థానం నుంచి శ్రీరామచంద్రుడు, సీతా, లక్ష్మణ హనుమత్ సమేతుడై భక్తజన పరివారంగా సాయిదర్బార్ అద్దాల మందిరానికి బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు చేరుకోనున్నారని వివరించారు. విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నామని, భక్తులు తరలిరావాలని కోరారు.



ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

భక్తిశ్రద్ధలతో ఆషాఢ త్రయోదశి



మీనాక్షి, సుందరేశ్వరస్వామి ఆలయంలో..



మూలస్థానేశ్వరాలయంలో..

నెల్లూరు(బృందావనం): ఆషాఢ త్రయోదశిని పురస్కరించుకొని మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరాలయంలో చిన్న వెండి నంది ఉత్సవాన్ని విశేషంగా మంగళవారం నిర్వహించారు. ఈఓ అర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.

➡ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలోని మీనాక్షి, సుందరేశ్వరస్వామి ఆలయంలో ప్రదోషకాల పూజలను విశేషంగా నిర్వహించారు. ఈఓ కోవూరు జనార్దన్‌రెడ్డి పర్యవేక్షించారు.

12న చెస్ ఎంపికలు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): జిల్లా స్థాయి సీనియర్ ఉమెన్ చెస్ చాంపియన్‌షిప్ ఎంపికలను ఈ నెల 12న నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు. చిల్డ్రన్స్ పార్కు సమీపంలోని రాయ్ చెస్ అకాడమీలో నిర్వహించనున్నామని, 960 33 45326 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

మెరిసిన స్వర్ణాల

నగరంలోని స్వర్ణాల చెరువులో నిర్వహిస్తున్న రొట్టెల పండగకు భక్తులు మంగళవారం భారీగా తరలివచ్చారు. రొట్టెలను వదిలి.. బారాషహీదుల సమాధులను దర్శించుకున్నారు.
– సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు



విద్యుద్దీపాలతో శోభిల్లుతున్న బారాషహీద్ దర్గా ప్రాంగణం



బారాషహీదుల దర్శనార్థం బారులుదీరిన భక్తులు



గంధం బిందెలతో..

